News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :196 | ఖమ్మం | ఆదివారం , సెప్టెంబర్ 1, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మేఘం బద్దలైంది..



- గంటకు 6 సెం.మీ. పైగా వర్షపాతం
- వాయుగుండం, రుతుపవన ద్రోణి ప్రభావం
- విజయవాడలో గత 20 ఏళ్లలో ఎన్నడూ చూడని వర్షం
- మునకేసిన పలు ప్రాంతాలు
- జలమయమైన గుంటూరు

ఇటు బంగాళాఖాతంలో వాయుగుండం.. అటు అరేబియా మహాసముద్రంపై కదులుతున్న తుపాను ప్రభావంతో ఏర్పడిన రుతుపవన ద్రోణి కలవడంతో మేఘాలు బద్దలయ్యాయి. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల్ని ముంచేశాయి. విజయవాడ, గుంటూరు, ఏలూరు సహా పలు పట్టణాలు జలదిగ్బంధంలోకి చేరాయి. ఉరుములు, మెరుపులతో మురిసిన అత్యంత భారీవర్షాలకు వాగులు, వంకలు ఏకమవ్వడంతో.. పంటపొలాలు, పల్లెలు చెరువుల్ని తలపించాయి. విజయవాడలో రహదారులపై మూడు నుంచి నాలుగు అడుగులకు పైగా నీరు నిలవడంతో.. ద్విచక్రవాహనాలు, కార్లు, బస్సులు కూడా ముందుకు కదల్లేకపోయాయి. అత్యవసర పని ఉంటే తప్ప.. ద్విచక్ర వాహనదారులెవరూ రోడ్డుమీదకు రావద్దని అధికారులు ప్రకటించడమే పరిస్థితికి అద్దం

వివరాలు 2లో..




## ‘వాయుగుండం’.. వర్షగండం

### సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు
### హుజూర్‌నగర్‌లో 29, చిలుకూరులో 28 సెం.మీ. వర్షపాతం
### కోదాడ వద్ద హైదరాబాద్-విజయవాడ రహదారిపై నిలిచిన రాకపోకలు
### విజయవాడ వెళ్లే వాహనాలు మిర్యాలగూడ, గుంటూరు మీదుగా మళ్లింపు
### నేడు, రేపు రాష్ట్రంలో రెడ్ ఎలర్ట్

ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో శుక్రవారం రాత్రి నుంచి కుండపోతగా వానలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వాగుల ఒడ్డున ఉన్న గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. రిజర్వాయర్ల గేట్లు ఎత్తుతున్నందున దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. శనివారం అత్యధికంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో 29.3, చిలుకూరులో 28.2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో 21.3 సెం.మీ. కురిసింది. ఇక్కడ శుక్రవారమూ 18.1 సెం.మీ. నమోదైంది. ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం పశ్చిమ-వాయవ్య



వివరాలు 2లో..

## హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే నిర్మాణం

- బౌద్ధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలని నిర్ణయం
- నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయం
- సాగర్ స్కైవాక్ వే ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం



హైదరాబాద్‌లోని హుసేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే నిర్మిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో బౌద్ధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. బ్యాక్ వాటర్ వరకు బోటింగ్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించింది. హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ – నాగార్జున సాగర్ మధ్య నాలుగు లైన్ల రోడ్డును నిర్మించాలని ప్రతిపాదించారు.

## తెలంగాణలో మొత్తం 6,242 డెంగ్యూ కేసులు.. హై రిస్క్ జిల్లాలివే...




తెలంగాణలో సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేశారు హెల్త్ మినిస్టర్ దామోదర నరసింహ. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియాల కట్టడి పై తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని, టెస్టులను, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను

వివరాలు 2లో..

## ఆడబిడ్డల రక్షణలో రాజీపడే ప్రసక్తే లేదు

### సైబర్ నిపుణులతో లోతుగా దర్యాప్తు
### గుడ్లవల్లేరు కళాశాల ఘటన విచారణపై సీఎం చంద్రబాబు సమీక్ష

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాలు పెట్టారనే అంశంలో జరుగుతున్న విచారణపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబునాయుడు టెలీకాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ ఘటన వెలుగు చూసిన తర్వాత ఎస్పీ, కలెక్టర్‌ను శుక్రవారం కళాశాలకు పంపిన సీఎం అప్పటి నుంచి విచారణ వివరాలను

వివరాలు 2లో..



## పార్టీ మారిన వాళ్లు ఏమయ్యారో కళ్లారా చూశాం

- వైసీపీకి గుడ్ బై చెబుతున్న నేతలు
- ఎమ్మెల్సీలు పార్టీకే కాకుండా, పదవికి కూడా రాజీనామా చేస్తున్న వైనం
- వాళ్లు ఎందుకు వెళ్లిపోతున్నారో ఓసారి ఆలోచించుకోవాలన్న రోజా
- పార్టీకి ద్రోహం చేసి వెళ్లిపోయిన వాళ్లను ఎవరూ గౌరవించరని వెల్లడి

వివరాలు 2లో..



## దోచుకున్న సొమ్ము విదేశాల్లో దాచారు.. ప్రజల్లోకి ఏ మొఖం పెట్టుకుని వస్తవ్ కేసీఆర్



బీఆర్‌ఎస్ నేతలు దోచిన సొమ్మును విదేశాల్లో దాచిపెట్టారని ఆరోపించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. రామగుండం బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. ఏ మొహం పెట్టుకుని కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని విమర్శించారు. రుణమాఫీపై బీఆర్‌ఎస్ నేతలు దుష్ప్రచారం

వివరాలు 2లో..

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



- భారీ వర్షాల నేపథ్యంలో పలు సూచనలు చేసిన నారా లోకేశ్
- అలర్ట్ మెసేజ్ లు గమనిస్తూ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్న లోకేశ్
- వరద ప్రభావిత ప్రాంతాల్లో బయటకు రాకపోవడమే మంచిదని సూచన

ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు మంత్రి నారా లోకేశ్ పలు సూచనలు చేశారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తం గా ఉండాలని ఆయన హెచ్చరించారు.

వివరాలు 2లో..

## భారీ వర్షాలు... స్కూళ్లకు సెలవులపై కలెక్టర్లదే నిర్ణయం

- వర్షాలపై జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచన
- వరదలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్న సీఎస్



తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఆయా జిల్లాల్లో సెలవులపై కలెక్టర్లదే నిర్ణయమని తెలంగాణ సీఎస్ శాంతికుమారి తెలిపారు. శనివారం వర్షాలపై జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల్లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరదలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశాలున్నాయని హెచ్చరించారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు లోతట్టు, వరద ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద ఒక అధికారితో పర్యవేక్షించాలన్నారు. మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా చూడాలని సూచన చేశారు. మ్యాన్ హోళ్లు తెరవకుండా చూడాలన్నారు.

## ఆరుగురు అధికారులపై కేసులు



- ఈర్లచెరువు, ఎర్రకుంటల్లో నిర్మాణాలకు అనుమతులిచ్చినందుకే..
- హైడ్రా కమిషనర్ ఫిర్యాదు మేరకు నమోదు
- ఇద్దరు భవన నిర్మాణదారులపైనా చర్యలు

చెరువుల బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులిచ్చిన ఆరుగురు అధికారులపై సైబరాబాద్ ఈవోడబ్ల్యూ(ఆర్థిక నేరాల విభాగం) పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి.

వివరాలు 2లో..

# 'వాయుగుండం'.. వర్షగండం

- మొదటి పేజి తరువాయి

దిశగా కదులుతూ ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలోని విశాఖపట్నం, గోపాల్‌పూర్ మధ్య కళింగపట్నానికి సమీపంలో శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం లోగా తీరం దాటే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రభావంతో ఆది, సోమవారాల్లోనూ అతి భారీ నుంచి అత్యంత భారీ వానలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది.

### నిలిచిన రాకపోకలు

కోదాడ మండలం శ్రీరంగాపురం వద్ద హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపైకి చెరువు నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. జగ్గయ్యపేట వద్ద కూడా రోడ్డు బ్లాక్ అయ్యింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను నార్కెట్‌పల్లి నుంచి వయా మిర్యాలగూడ, గుంటూరు మీదుగా తరలిస్తున్నారు. మధిర మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో ఇళ్లలోకి వరద నీరొచ్చింది. సత్తుపల్లిలోని ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. మధిర మండలం కిష్టాపురం వద్ద పాలవాగు పొంగి ప్రవహించడంతో సాయంత్రం వైరా, మధిర మధ్య రాకపోకలు నిలిపివేశారు. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో మల్లెపల్లి వద్ద వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ వరదలో ఓ కారు చిక్కుకోగా స్థానికులు వచ్చి అందులోని ప్రయాణికులను రక్షించారు. కోడేరు మండలంలోని కేఎల్ఐ కాలువ పొంగడంతో అధికారులు గండికొట్టి వరదను సమీపంలోని వాగులోకి మళ్లించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని నార్లాపురానికి చెందిన పుట్ట మహేశ్(21) అనే పశువుల కాపరి పిడుగుపాటుతో మృతిచెందాడు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద 1.40 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా అంతే స్థాయిలో దిగువకు వదులుతున్నారు. నల్గొండ జిల్లాలో పలు ప్రాంతాల్లో వరద, డ్రైనేజీ పొంగడంతో ఇళ్లలోకి నీరు చేరింది. మెదక్ జిల్లాలో ఈసా, యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ నది ఉప్పొంగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య నడిచే పలు రైళ్లను శని, ఆది, సోమవారాల్లో రద్దు చేసినట్లు రైల్వేశాఖ ప్రకటించింది. శనివారం 4, సెప్టెంబరు 1న 6, 1 నుంచి 2వ తేదీ వరకు మరో 6 రైళ్లను రద్దు చేసినట్లు తెలిపింది.

### నగరంలో ముసురు

హైదరాబాద్ నగరంలో పొద్దంతా ముసురు వాన పడుతూనే ఉంది. చాలా కాలనీలు, బస్తీల్లో డ్రెయిన్లు పొంగాయి. అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. విజయవాడ- హైదరాబాద్ మార్గంలోనూ ప్రధాన రహదారిపై వరద చేరడంతో వాహన రాకపోకలకు కొంత సమయం అంతరాయం కలిగింది. విద్యాలయాలకు సెలవు ప్రకటించకపోవడంతో వానలో విద్యార్థులు అవస్థలుపడ్డారు.

### 9 జిల్లాలకు రెడ్ ఎలెర్ట్

వాయుగుండం నేపథ్యంలో రాష్ట్రంలోని 9 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ ఎలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో 20 సెంటీ మీటర్లకు పైగా వర్షం నమోదయ్యే సూచనలు ఉన్నాయి. మరో 12 జిల్లాల్లోనూ అతి భారీ వర్షాలు కురుస్తాయని అప్రమత్తం చేసింది. లోతట్టు ప్రాంతాలు, రోడ్లు, లోలెవల్ వంతెనలు మునిగిపోయే ప్రమాదం ఉందని, విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని అప్రమత్తం చేసింది.

సూర్యాపేట జిల్లా కోదాడలోని పురపాలక కార్యాలయంలో వరద చేరడంతో తడిసిన పత్రాలు

### నేడు హెచ్చరికలు ఉన్న జిల్లాలు

రెడ్ ఎలెర్ట్(అత్యంత భారీ- 20.5 సెం.మీ.పైన వర్షపాతం): ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల

ఆరెంజ్ ఎలెర్ట్(అతి భారీ- 11.5 సెం.మీ.పైన): కుమురం భీం, మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి

ఎల్లో ఎలెర్ట్(భారీ- 6.4 సెం.మీ. పైన): రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్

### హెడ్ క్వార్టర్లు వీడొద్దు: మంత్రి ఉత్తమ్

వాతావరణశాఖ రెడ్ ఎలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో అధికారులెవరూ హెడ్ క్వార్టర్లను వీడి వెళ్లొద్దని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం ఆదేశించారు. ఎవరూ సెలవులు పెట్టొద్దని, ఎప్పటికప్పుడు రిజర్వాయర్లు, చెరువులను తనిఖీ చేయాలన్నారు.

# మేఘం బద్దలైంది..

- మొదటి పేజి తరువాయి

పట్టింది. విజయవాడ నుంచి గుంటూరు, కంచికచర్ల, విశాఖపట్నం వైపు వెళ్లే జాతీయ రహదారులపైకి వరద పోటెత్తడంతో రాకపోకలు స్తంభించాయి. గురువారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొండచరియలు విరిగిపడడంతో విజయవాడలో ఆరుగురు మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలపాలయ్యారు. గుంటూరు జిల్లా ఉప్పలపాడులో కారు కొట్టుకుపోయి అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు చనిపోయారు. కొండచరియలు విరిగిపడి మరో వృద్ధురాలు మరణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని కార్యక్రమాలూ రద్దు చేసుకుని, భారీ వర్షాలపై శనివారం ఉదయం నుంచి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ.. జిల్లా కలెక్టర్లు, అధికారులకు ఆదేశాలిచ్చారు.

పశ్చిమమధ్య, దాన్ని అనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం శనివారం దక్షిణ ఒడిశా తీరప్రాంతంలో వాయుగుండంగా బలపడింది. సగటు సముద్రమట్టంపై ఉన్న రుతుపవనద్రోణి కూడా వాయవ్య అరేబియా సముద్రంపై ఉన్న తుపాను కేంద్రం నుంచి.. నలియా, మాలెగావ్, బ్రహ్మపురి, జగదల్పూర్, కళింగపట్నం మీదుగా వాయుగుండం కేంద్రం వరకు కొనసాగింది. వీటి ప్రభావంతో కుంభవృష్టి కురిసింది. దీని విస్తృతి 400 కి.మీ. ఉన్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

### గంటకు 6 సెం.మీ. వర్షం

వాయుగుండం, ద్రోణి ప్రభావంతో.. కొన్నిచోట్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదైంది. రాజధాని పరిధిలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ప్రాంతంలో గంటకు 6 సెం.మీ వర్షం కురవడం గమనార్హం. శుక్ర, శనివారాల్లో (రాత్రి 7 గంటల వరకు) కలిపితే.. ఈ ప్రాంతంలో 39.75 సెం.మీ. వర్షం కురవడం గమనార్హం.

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రాలలో శనివారం ఉదయం 8.30 నుంచి రాత్రి 7 గంటల మధ్య 22.15 సెం.మీ. వర్షం కురిసింది. - విజయవాడలో శనివారం ఉదయం నుంచి రాత్రి 7గంటల మధ్య 10.65 సెం.మీ. వర్షం కురవగా.. ముందురోజు కూడా కలిపితే మొత్తం 27.4 సెం.మీ. నమోదైంది. 10 గంటల్లోనే 16 సెం.మీ. కురవడం గమనార్హం.- పల్నాడు జిల్లా అమరావతి మండలం ధరణికోట జైల్‌సింగ్ కాలనీలో ఇళ్లలోకి వరదనీరు చేరింది. అచ్చంపేట విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో వర్షపునీరు చేరడంతో.. సరఫరా నిలిపేశారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు చెరువు పొంగడంతో గ్రామంలోని ఇళ్లలోకి వరదనీరు చేరింది. గుంటూరు-మాచర్ల ప్రధాన రహదారిలో రాజుపాలెం మండలం అనుపాలెం వద్ద రహదారిపై నీటి ప్రవాహంతో రాకపోకలు నిలిచాయి. - ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. గత 20 ఏళ్లలో ఇంతటి వరద బీభత్సం ఎన్నడూ చూడలేదని విజయవాడలో పలువురు పేర్కొన్నారు. యనమలకుదురులో కొండచరియలు పడి 20 మేకలు, గొర్రెలు మృతిచెందాయి. కట్టలేరు, మున్నేరు, కీసర పొంగి ప్రవహించాయి. పలు ప్రాంతాల్లో రాకపోకలు స్తంభించాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లాతో సంబంధాలు తెగిపోయాయి. విజయవాడ-భద్రచలం రహదారిపైకి నీరు రావడంతో వాహనాలు నిలిచిపోయాయి. కట్టలేరు పొంగడంతో వినగడప వద్ద రవాణా నిలిపివేశారు. మచిలీపట్నం నగరాన్ని వరద ముంచెత్తింది. పలు ప్రాంతాల్లో డ్రైన్లు పొంగి వరిచేలల్లోకి నీరు చేరింది.

### కాజ టోల్‌గేట్ వద్ద వరద నీటి ఉద్ధృతి

### కట్టుబట్టలతో బయటకు..

కైకలూరు తహసీల్దారు, ఎంపీడీఓ కార్యాలయాలు, ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంగణాలు జలమయమయ్యాయి. ముదినేపల్లి అంబేడ్కర్ కాలనీలో ఇళ్లలోకి వర్షపునీరు చేరింది. ఆగిరిపల్లి మండలంలో కుంపినివాగు పొంగడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. ఏలూరు పరిధిలోని కొత్తూరులో చెట్టు కూలింది. జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో భారీగా నీరు నిలిచింది. పాలకొల్లు, కైకలూరు, ఏలూరు తదితర ప్రాంతాల్లో బస్టాండ్లన్నీ వాగుల్ని తలపించాయి. ఎర్రకాలువ ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి.. నీటిని విడుదల చేశారు. జంగారెడ్డిగూడెం-అశ్వరావుపేట రోడ్డులో, ఏలూరు-కొత్తూరు రోడ్డులో చెట్లు కూలడంతో విద్యుత్తు సరఫరా నిలిచింది.

### నీట మునిగిన వరి, పత్తి, మిరప

భారీ వర్షాలకు పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో భారీ ఎత్తున పంటపొలాలు నీట మునిగాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జులైలో కురిసిన వర్షాలకు.. ఆలస్యంగా నాట్లు వేసిన రైతులు నరసాపురం, ఆచంట, పోడూరు, ఉండి, కాళ్ల, ఆకివీడు ప్రాంతాల్లో ఆగస్టులో నాట్లు వేశారు. ప్రస్తుత వర్షాలకు అవన్నీ ముంపుబారిన పడ్డాయి. ముదినేపల్లి మండలం వనదురులో పంటకాల్వకు గండిపడటంతో వేల ఎకరాల్లో వరి నీటమునిగింది. ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో కురిసిన చెదురుమదురు జల్లులు పంటలకు అనుకూలించాయి. ఎన్టీఆర్ జిల్లాలో పత్తి, మిర్చి పంటలకు తీరని నష్టం కలిగించింది. జిల్లాలో 15వేల ఎకరాల్లో మిరప మొక్కలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పెసర, మినుము పంటలకు తీరని నష్టం వాటిల్లింది. గింజ చేతికి వచ్చే పరిస్థితి లేదు.

**కాకినాడ జిల్లా తాటిపర్తిలో మునిగిన పత్తి పంట**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణం- అశ్వారావుపేట రహదారిపై కూలిన భారీ మర్రి వృక్షం. ఈ చెట్టుకింద ఓ కారు చిక్కింది. రెండు విద్యుత్తు స్తంభాలు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ పడిపోయాయి.

## తెలంగాణలో మొత్తం 6,242 డెంగ్యూ కేసులు..

- మొదటి పేజి తరువాయి

ఆదేశించారు.క్షేత్ర స్థాయిలో అకస్మిక పర్యటనలు చేసి బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### డెంగ్యూ కేసులు

తెలంగాణలో జనవరి 1 నుంచి ఆగష్టు 30 2024 వరకు మొత్తం లక్షా 6 వేల356 మందికి టెస్టులు చేయగా 6,242 మందికి పాజిటివ్ వచ్చింది. 6 శాతం పాజిటివిటీ రేటు

మొదటి పది డెంగ్యూ హై రిస్క్ జిల్లాలు: హైదరాబాద్ (2,073), సూర్యపేట (506), మేడ్చల్ మల్కాజ్ గిరి (475), ఖమ్మం (407), నిజామాబాద్ (362), నల్గొండ (351), రంగారెడ్డి (260), జగిత్యాల (209), సంగారెడ్డి (198), వరంగల్ (128)

### చికున్ గున్యా

తెలంగాణలో జనవరి 1 నుంచి ఆగష్టు 30, 2024 వరకు మొత్తం 3,127మందికి టెస్టులు చేయగా .. 167 చికున్ గున్యా కేసులు నమోదయ్యాయి. పాజిటివిటీ రేటు 5 శాతంచికున్ గున్యా హై రిస్క్ జిల్లా హైదరాబాద్ (74), మహబూబ్ నగర్ (20), వనపర్తి (17), రంగారెడ్డి (16), మేడ్చల్ (11)

### మలేరియా

జనవరి 1 నుంచి ఆగష్టు 30 2024 వరకు మొత్తం 22లక్షల80 వేల500 మందికి టెస్టులు చేయగా.. 197 మందికి పాజిటివ్ వచ్చింది. పాజిటివిటీ రేటు 0.01 శాతం

**మొత్తం జ్వరం కేసుల సంఖ్య: 2 లక్షల 99 వేల 708**

# ఆరుగురు అధికారులపై కేసులు

- మొదటి పేజి తరువాయి

ఎర్రకుంట చెరువులో అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన నిజాంపేట మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణారావు, బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్, మేడ్చల్- మల్కాజిగిరి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ సహాయ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, హెచ్ఎండీఏ సహాయ ప్రణాళిక అధికారి సుధీర్‌కుమార్‌పై ఓ కేసుబీ ఈర్ల చెరువులో అక్రమ నిర్మాణాలకు అనుమతిచ్చినందుకు చందానగర్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సుధాంశు, జీహెచ్ఎంసీ సహాయ పట్టణ ప్రణాళిక అధికారి ఎం.రాజ్‌కుమార్ తదితరులపై మరో కేసు నమోదైంది. హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం రాత్రి ఈ కేసులు నమోదు చేశారు. ఈర్లచెరువు బఫర్ జోన్‌లో భవనాలు నిర్మించిన ఇద్దరు నిర్మాణదారులపై కేసు నమోదైంది. ఫిర్యాదుల్లో పేర్కొన్న ప్రకారం వివరాలిలా..

### బఫర్ జోన్‌లో మూడు భవనాలు

చందానగర్ సర్కిల్ మదీనాగూడ గ్రామంలోని ఈర్ల చెరువు బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలకు 2023 మే 4 నుంచి 2024 జులై 23 మధ్య చందానగర్ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా పనిచేసిన ఎం.రాజ్‌కుమార్, 2020 ఫిబ్రవరి 20 నుంచి 2023 జులై 18 వరకు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన ఎన్.సుధాంశు అనుమతులు ఇచ్చారు. బఫర్ జోన్‌లోని సర్వే నంబరు 25లో 148, 149, 150 ప్లాట్ నంబర్లతో 223.24 చదరపు మీటర్ల చొప్పున విస్తీర్ణంలో నాలుగు అంతస్తుల భవనాలు మూడు నిర్మించారు. దుర్భాకుల కృష్ణకిశోర్, డి.స్వర్ణలత యజమానులుగా ఉన్న మూడు భవనాలకు 2023 జూన్ 21న జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ నుంచి అనుమతి లభించింది. ఈ అక్రమ నిర్మాణాలను ఆపేయాలని నీటిపారుదల శాఖ పదేపదే అభ్యర్థించినా.. హెచ్చరించినా వారు పట్టించుకోలేదు. అవి అక్రమ నిర్మాణాలని జీహెచ్ఎంసీ నార్త్‌ట్యాంక్ డివిజన్ ఎస్ఈ బృందం తేల్చింది. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఈ ఏడాది జనవరి, మార్చిలలో చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు నీటిపారుదల శాఖ లేఖలు రాసింది. అయినప్పటికీ 2024 మార్చి 22న అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సైతం ఇచ్చారు. మూడు అంతస్తుల్లో భవనాల నిర్మాణానికి అనుమతివ్వగా నాలుగు అంతస్తులు నిర్మించారు. దీనిపై ప్లాట్ నంబర్లు 149, 150లలో నిర్మించిన భవనాలకు చందానగర్ డిప్యూటీ కమిషనర్ ఈ ఏడాది మే 23న షోకాజ్ నోటీసులు జారీ చేశారు. బిల్డర్ స్పందించకపోవడంతో మళ్లీ తాఖీదులిచ్చారు. 15 రోజులైనా స్పందన లేకపోవడంతో భవనాలను కూల్చేందుకు జీహెచ్ఎంసీ యత్నించింది. ఆ తర్వాత అనుమతుల్ని రద్దు చేసేందుకు జీహెచ్ఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు నోట్‌ఫైల్ చేసినా ఇప్పటికీ పూర్తి కాలేదు. చెరువులపై జులై 20న నిర్వహించిన సమీక్షలో ఈర్ల చెరువుపై నీటిపారుదల శాఖ లేవనెత్తిన అభ్యంతరాల మేరకు 22న హైడ్రా పరిశీలించింది. ఉల్లంఘనులతో అధికారులు కుమ్మక్కైనట్లు గుర్తించింది. అక్రమ కట్టడాలను ఆగస్టు 10, 11 తేదీల్లో కూల్చేసింది.

### ఈర్లచెరువు బఫర్ జోన్‌లో భవనాలు నిర్మించిన ఇద్దరిపై..

మదీనగూడలోని ఈర్లచెరువు బఫర్ జోన్‌లో భవనాలు నిర్మించిన ఇద్దరిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నీటిపారుదల శాఖ నార్త్‌ట్యాంక్ డివిజన్ ఏఈఈ వి.గంగాపావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆగస్టు 18న కేసు నమోదు చేయగా.. శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసు ఎఫ్ఐఆర్‌లోని వివరాల ప్రకారం.. ఈర్లచెరువు బఫర్‌జోన్‌లోని సర్వే నంబరు 25లో మూడు భవనాలు నిర్మించారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమంటూ డి స్వర్ణలత, డి.కిశోర్‌లపై కేసు నమోదైంది.

## పార్టీ మారిన వాళ్లు ఏమయ్యారో కళ్లారా చూశాం

వైసీపీకి రాజీనామా చేస్తున్న వారి సంఖ్య గత కొన్ని రోజులుగా పెరుగుతోంది. ఎమ్మెల్సీలు సైతం పార్టీకి, పదవికి రాజీనామాలు చేసి వెళ్లిపోతున్నారు. దీనిపై మాజీ మంత్రి రోజా స్పందించారు. పార్టీ నుంచి వెళ్లిపోవడం ఇదేమీ కొత్త కాదని, 2014 నుంచి 2019 వరకు విపక్షంలో ఉన్నప్పుడు కూడా వైసీపీ నుంచి కొందరు వెళ్లిపోయారని వెల్లడించారు. పార్టీ మారిన వాళ్లు ఏమయ్యారో కూడా కళ్లారా చూశామని అన్నారు. "పార్టీ సిద్ధాంతాలు నచ్చి ప్రజలతో ఎన్నుకోబడిన వాళ్లు, పార్టీ ద్వారా నియమించబడిన వాళ్లు తాము ఎందుకు వెళ్లిపోతున్నామన్నది ఒకసారి ఆలోచించుకోవాలి. దీని వల్ల జగనన్నకు, వైసీపీకి ఎలాంటి నష్టం ఉండదు. పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన వాళ్లను ఎవరూ గౌరవించరు, క్షమించరు" అని రోజా స్పష్టం చేశారు.

## దోచుకున్న సొమ్ము విదేశాల్లో దాచారు.. ప్రజల్లోకి ఏ మొఖం పెట్టుకుని వస్తవ్ కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ కానీ రైతులెవరూ అధైర్య పడొద్దని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ సమయంలో ప్రజల మనసులు గెలుచుకుందన్నారు భట్టి. ఉద్యోగులకు ప్రతి నెల ఫస్ట్ కే జీతాలిస్తున్నామని చెప్పారు. రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పాం చేసి చూపించామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రూ. కోటితో ఇన్సురెన్స్ చేశామన్నారు. విద్యుత్ కార్మికులు 24 గంటలు పనిచేస్తున్నారని చెప్పారు. థర్మల్ పవర్ ప్రాజెక్టు పెట్టాం.. సోలార్ పవర్ ప్రాజెక్టు తెస్తామన్నారు భట్టి. పవర్ సర్ ప్లస్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ను అమ్ముతామన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.ఏటా మహిళలకు 20 వేల వడ్డీలేని రుణాలిస్తామన్నారు భట్టి విక్రమార్క. తమ ప్రభత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు పెడతామన్నారు. గురుకులాల్లో చదివే బిడ్డలకు బెస్ట్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కట్టి తీరుతామన్నారు. సంపద మొత్తం ప్రజలకు పంచిపెడుతున్న ప్రభుత్వం తమదన్నారు భట్టి.

## ఆడబిడ్డల రక్షణలో రాజీపడే ప్రసక్తే లేదు

- మొదటి పేజి తరువాయి

ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. ఇప్పటి వరకు విచారణలో సాధించిన పురోగతిపై అధికారులతో చర్చించారు. విద్యార్థినులు చెప్పే అంశాల ఆధారంగా లోతుగా, అన్ని కోణాల్లో విచారణ జరపాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జరిపిన పరిశీలనలో రహస్య కెమెరాలు ఏవీ దొరకలేదని అధికారులు చెప్పగా.. మరింత లోతుగా పరిశీలించాలని సూచించారు. అనుమానితుల ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను సైబర్ నిపుణుల ద్వారా పరిశీలించాలని ఆదేశించారు. డేటా తొలగించే అవకాశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని టెక్నికల్‌గా ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకోవాలని నిర్దేశించారు. ఆడబిడ్డల భద్రత, మహిళల వ్యక్తిగత గోప్యత విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి ఘటనలు జరగకుండా సైబర్ సెక్యూరిటీ నిపుణుల ఆధ్వర్యంలో డీబగ్గింగ్ పరికరాలతో అన్ని చోట్లా తనిఖీలు చేపట్టే విషయాన్ని పరిశీలించాలని ఆదేశించారు. నేరం జరిగిందా? లేదా అనేది పూర్తి విచారణ తర్వాతనే తేలుతుందని, తప్పు జరిగిందని తేలితే మాత్రం నిందితులను వదిలేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఎవరి దగ్గరైనా ఘటనకు సంబంధించిన అదనపు సమాచారం, ఆధారాలు ఉంటే నేరుగా తనకే పంపాలని సీఎం కోరారు. ఇదే సమయంలో కొందరు ఈ ఘటనను ఆధారంగా చేసుకుని విద్యార్థినులను మరింత భయపెట్టేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారి చర్యలను అడ్డుకోవాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

### ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు

గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల ఘటనపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అనుమానిత విద్యార్థిని స్నేహితుడితో సన్నిహితంగా ఉండేవారిని స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. వారి సెల్‌ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ జేఎన్‌టీయూ నుంచి ప్రధాన సాంకేతిక నైపుణ్య అచార్యులు, పోలీస్‌శాఖకు చెందిన అత్యున్నత సాంకేతిక నిపుణులతోపాటు మొత్తం 10 మంది ఆధారాల కోసం శోధిస్తున్నారు. సాంకేతిక నిపుణులు, ప్రత్యేక బృందాలతో చేస్తున్న దర్యాప్తు పురోగతిలో ఉందని, రెండు మూడు రోజుల్లో దీన్ని ముగిస్తామనిఎస్పీ గంగాధర్ తెలిపారు.

## ప్రధాని మోడీ పదేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి

ప్రపంచంలోనే విశ్వ గురువుగా ప్రధాని మోడీ

శ్రీ సత్య సాయి జిల్లాలో 4 లక్షల సభ్యత్వాలే లక్ష్యం

సమావేశంలో సత్యసాయి జిల్లా బీజేపీ అధ్యక్షులు జీఎం శేఖర్



**గోరంట్ల, ఆగస్టు 31,**దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 10 ఏళ్లుగా చేస్తున్న అభివృద్ధి సంక్షేమం విప్లవాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి గడపకు ప్రతి తలుపు తట్టి తెలియచేసి శ్రీ సత్య సాయి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 4 లక్షల సభ్యత్వాలే లక్ష్యంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు పనిచేయాలని శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని ఆయన స్వగృహంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భూత్ అధ్యక్షులతో పాటు మీడియాతో మాట్లాడుతూ దేశంలోనే ప్రతి గ్రామంలోనూ అన్ని ప్రాంతాలలో రెండవ తేదీ ప్రధాని నరేంద్ర మోడీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నినిర్వహించడం జరుగుతుందని మొదటి విడతగా సెప్టెంబర్ 2 నుండి 25 వరకు మరియు రెండవ విడతగా అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించడం జరుగు తుందన్నారు, మిగతా పార్టీల కంటే భిన్నంగా ఆరు సంవత్సరములకు ఒకసారి ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవడం జరుగుతుందని ప్రపంచంలోని పార్టీకి ఎంత పార్టీ 18 కోట్ల సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ అని తెలిపారు, అలాగే ఆంధ్రప్రదేశ్ లో కూడా కోటి సభ్యత్వని లక్ష్యంగా చేయాలని పార్టీ నిర్ణయించిందని,ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు లక్షల 50 వేల సభ్యత్వాలు భారతీయ జనతా పార్టీకి ఉండగా నూతనంగా ఏర్పడిన సత్యసాయి జిల్లాలో నాలుగు లక్షల సభ్యత్వలె లక్ష్యంగా నిర్వహించేందుకు కృషి చేయడం జరుగు తుందన్నారు, ప్రతి అసెంబ్లీ నుంచి 50 వేలు తగ్గకుండా నిర్వహించాలని 31 వ తేదీన 10 గంటల నుండి నాలుగు గంటల వరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో అధ్యక్షుల ఆధ్వర్యంలో కార్యశాల సమావేశాలను 1846 పోలింగ్ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు, ప్రధాని నరేంద్ర మోడీ విశ్వ గురువుగా పేరు పొందారని, భారత్ ప్రపంచ దేశాలను శాసించే స్థాయికి అభివృద్ధి చెందడం జరుగుతుందని తెలిపారు, బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి అత్యధికమంది సభ్యత్వాలు చేసుకునేలా కృషి చేయాలని కోరారు, ఈ సమావేశంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్టు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,నాగరాజు యాదవ్, శంకర్ రెడ్డి ముంతాజమ్మ,షబ్బీర్ అహ్మద్,బోయ లక్ష్మీనారాయణ, వైరింగ్ నరేష్ కుమార్,అంజి,ముద్దుకృష్ణ,నరసింహులు, లక్ష్మీదేవమ్మ,వెంకట చలం తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సాహాయం అందించిన యువ నాయకుడు శ్రీకాంత్



సీ కే న్యూస్ సెప్టెంబర్ 01.రిపోటర్ ( కొండి శ్రీనివాస్ ) చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో మరణించిన వ్యక్తుల కుటుంబలను పరామర్శించిన చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన. మఠం.నరసవ్వ.కుటుంబానీకి పరామర్శించి.50. కిలోల బియ్యం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అందజేయడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నరసింహులు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్ మరియు ఇబ్రహీంపూర్ గ్రామ అధ్యక్షుడు బెదరమైన స్వామి ఉపాధ్యక్షుడు దొరగొల పోచయ్య. మఠం నాగరజు .మల్లేశం. దుర్గయ్య. రాజు. సాయి. షాదుల్. యాదయ్య. స్వామి. వెంకటి. రమేష్. అప్సర్.తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ ఈ ఓ ఎంఈఓ జేఎల్ డైట్ లెక్చరర్ ప్రమోషన్లు ఇవ్వాలి-తపస్



సీ కే.న్యూస్.చేగుంట. సెప్టెంబర్. 01 రిపోటర్ (కొండి శ్రీనివాస్ )ఉమ్మడి చేగుంట. మండల్ నార్సింగి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు నార్సింగి మండలంలోని వివిధ ఉన్నత ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్ ను క్లియర్ చేసి డిప్యూటీ ఈవో,ఎంఈఓ, జూనియర్ లెక్చరర్,డైట్ లెక్చరర్ ప్రమోషన్లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 5 డిఏ లతోపాటు పిఆర్సి నీ వెంటనే అమలు చేయాలని, కేజీబీవీ %యూూ% ఉద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని బి ఇ డి చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా అవకాశం కల్పించాలని, మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో తపస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు జెట్టి మల్లేష్,పి.భాస్కర్ రెడ్డి, కోశాధికారి రాఘవేందర్ రావు, మహేష్,రావుల వెంకటేష్,తీగుళ్ల స్వామి, ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్,రాజు,పద్మ శ్రీ, కృప తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో 19 కేజీల గంజాయి స్వాధీనం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31, భద్రాచలం బ్రిడ్జి పాయింట్ లో ఉన్న చెక్ పోస్ట్ వద్ద ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో మూడు లక్షల డెబ్బై ఐదువేల రూపాయల విలువైన 19 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముంబాయికి చెందిన వ్యక్తి ఈ గంజాయిని ఒడిస్సా నుండి ముంబాయికి తరలిస్తుండగా ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని గంజాయిని సీజ్ చేసి ఎక్సైజ్ స్టేషన్ కు తరలించినట్లు, నిందితుడు ఈ గంజాయిని ఒడిస్సా లో ఒక కిలో నాలుగు వేల చొప్పున కొనుగోలు చేసి తీసుకొని వెళ్ళి ముంబైలో 25 వేలకు ఒక కిలో చొప్పున విక్రయిస్తారని ఎక్సైజ్ చెక్ పోస్ట్ సీఐ లావణ్య వెల్లడించారు.

## ఒడిస్సా, మల్కన్‌గిరి జిల్లాలో పెద్ద ఎత్తున మావోల డంప్ స్వాధీనం చేసుకున్న బి ఎస్ ఎఫ్ బలగాలు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,కలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలోని భేజంగివాడ అడవుల్లో శనివారం ఉదయం నుండి 142 బెటాలియన్ కు చెందిన బీఎస్ఎఫ్ జవాన్ల కూంబింగ్.. బెజంగివాడ అడవుల్లోని మెలిలాతుంగ్ గ్రామ సమీపంలోని గుహలో జవాన్లకు చిక్కిన మోయిస్టుల భారీ డంప్%ో% స్వాధీనం చేసుకున్న డంప్ లో రెండు మందుపాతరలు, 62 గిలెటిన్ కర్రలు, బ్యాటరీలు, విద్యుత్ వైర్లు, సోలార్ ప్యానెల్లు, నక్సల్ దుస్తులు, ప్రచార కరపత్రాలు%ో% మందుపాతరను వెలికి తీసిన తర్వాత అక్కడికక్కడే నిర్వీర్యం చేసిన భద్రత బలగాలు. జవాన్లను లక్ష్యంగా చేసుకునేందుకు మావోయిస్టులు ఈ పేలుడు పదార్థాలన్నింటినీ సేకరించినట్లు తేలిపిన బీఎస్ఎఫ్ బలగాలు..

# టిటిడి తరహాలో యదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చాలా సంతోషకరం.....

● తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 31:టిటిడి తరహాలో యదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.శనివారం రోజున యదగిరిగుట్ట లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..టిటిడి తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. టిటిడి అనుసరించిన తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ద్వారా స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయడం ద్వారా యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అదృష్టంగా బావిస్తున్నామన్నారు.దీంతోపాటు యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులు చాలా వరకు అర్థవంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని,ఇప్పటి వరకు జరిగిన పనులపై నివేదికను అందించాలని ఆదేశించడం శుభ పరిణామం అన్నారు.టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కి కూడా ఆలేరు నియోజకవర్గం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.టూరిజం లో భాగంగా యాదగిరిగుట్టలో అన్ని సౌకర్యాలు, అహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారు కూడా కృషి చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖ గారి నాయకత్వంలో ఇప్పటికీ పూర్వ వైభవం కోసం అనేక అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన విజయవంతం.





● ధన్యవాదాలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుక్రవారం పర్యటన విజయవంతం చేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఎంపి పర్యటనలో భాగంగా సుజాతనగర్ మండలంలోని సర్వారం, సింగభూపాలెం, రాఘవపురం, సుజాతనగర్ల లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి 50 కుటుంబాల వారు కాంగ్రెస్ లో చేరగా వారికీ కండువా కప్పి పార్టీ లోకి స్వాగతం పలికారు. కొత్తగూడెం లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రామవరం,గౌతమ్ నగర్, కూలీలైన్,న్యూ గొల్లగూడెం లలో 16, 17, 18, 19, 20, 24వ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో తన గెలుపుకు సహకరించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, ఆళ్ల మురళి, సుజాతనగర్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండె. హనుమంతరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవిప్రసన్న, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, ఆకునూరి కనకరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో భారీ వర్షాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31, వాతావరణ శాఖ సమాచారం ప్రకారం శనివారం నుండి బుధవారం 04 నవంబర్ 2024 వరకు జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణ పంచాయతీ మరియు గ్రామ పరిధి లోని. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, సుదూర ప్రాంత ప్రయాణాలు చేయరాదని, ప్రజలు ప్రయాణించే మార్గంలో వాగులు వంకలు దాటరాదని, గ్రామీణ ప్రాంతంలోని మట్టి గోడల ఇల్లు, పాకలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా అధికారులందరూ సమైక్యంగా పనిచేసే ఎటువంటి నష్టం కలగకుండా తమ వంతు బాధ్యతలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## వీధివాసుల నీటి కష్టాలు తొలగించేందుకు మోటర్ దానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 31,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం ఎస్సీ మాల కాలనీలో గత కొంతకాలం నుండి నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు గతంలో అధికారులకు విన్నవించిన కొంత సమస్య పరిష్కారం అయింది మళ్లీ అదే కష్టాలను ఎదుర్కొంటున్న ఈ విషయాన్ని గ్రామస్తులు అధికారులకు తెలియపరచగా ఎస్సీ మాల కాలనీకి చెందిన ఎస్సీ మాల కాలనీ గ్రామ పెద్దలు మందా పుల్లయ్య తండ్రి నరసయ్య మీ నీటి కష్టాలను తొలగించుతానని స్వచ్ఛందంగా తమ వంతు సహాయ సహకారాలు మా కుటుంబ సభ్యులు తరపున బోరు మోటర్ ను మానవత్వం దృక్పథంతో అవసరమైన పరికరాలను సమకూర్చుతానని ఇట్టి బోరును ఎస్సీ మాల కాలనీలో ఉన్నటువంటి ప్రజలు తమ అవసరాలను తీర్చుటకు మా వంతు కాలనీ వాసులందరకు ఉపయోగించుకోవచ్చు గ్రామ పంచాయతీ గ్రామ సెక్రెటరీ వారికి స్వాధీన పరుస్తున్నామని తెలియజేసినారు భవిష్యత్తులో మండలంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలియజేసినారు అంతేకాకుండా కాలనీ వాసులో సమస్యలను ఎల్లప్పుడూ కష్టసుఖాలు పాలు పంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మాల మహానాడు మండల కమిటీ సభ్యులు బడుగు వీరస్వామి, కల్లోజి వెంకట్ , కల్లోజి దినేష్ , గాథమ్ బన్ను, బడుగు మౌళి, కల్లోజి మనోజ్ , పసుపులేటి పవన్ , బర్ల వంశీ, వేమూరి అఖిల్ , మహిళలు కల్లోజి కనకమ్మ, కల్లోజి అనిత , కల్లోజి జ్యోతి, లక్ష్మీకాంత, కల్లోజి కుమారి, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## హెూమియో వైద్యశాల ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 31, ఇల్లందు ప్రభుత్వ హెూమియో వైద్యశాల ఆధ్వర్యంలో సంజీవయ్య నగర్ ఏరియా నందు జిల్లా ఆయుష్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ పి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లందు నందు వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పి జ్యోతి 87 మంది రోగులకు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి రజిత జి రాధిక విజయ్ కుమార్ ఎం స్వరూప సింధు ఎండి నజీమా ఆశా వర్కర్ వృద్ధాప్య శిబిరానికి విశేష స్పందన లభించింది

## ఐటిసి సిఎస్ఆర్ ఫండ్స్ తో నిర్మించనున్న పనులను పరిశీలించిన అధికారులు,నాయకులు.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పరిధిలో గల పాత సారపాక, గాంధీనగర్, రాజీవ్ నగర్, విజయనగర్, భాస్కర్ నగర్ ప్రాంతాల లో ఐటిసి సిఎస్ఆర్ ఫండ్స్ తో నిర్మాణం చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం పరిశీలించిన సారపాక పంచాయతీ కార్యదర్శి మహేష్ ఐటీసీ హెచ్ఆర్ మేనేజర్ చెంగల రావు మరియు కాంగ్రెస్ నాయకుల తో ఐటీసీ సిఎస్ఆర్ ఫండ్స్ తో నిర్మాణం చేపట్టదలచిన సైడ్ డ్రైన్స్ యొక్క పనులను పరిశీలించారు. అలాగే అక్కడ ఉన్న సమస్యలు రోడ్లు, కరెంటు స్తంభాలు వివిధ సమస్యలు స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు..ప్రతి సమస్యను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల కి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, డిసిసి మైనార్టీ సెల్ చైర్మన్ మహిముద్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ , మాజీ మండల అధ్యక్షులు పూల పెల్లి సుధాకర్ రెడ్డి,మండల నాయకులు గుంటక శేషిరెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీనివాసరావు, విజయనగరం, రాజీవ్ నగర్, భాస్కర్ నగర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# భారీ వర్షాలకు జాగ్రత్తలు పాటించండి

- తప్పనిసరి పరిస్థితుల్లో 100 కు డైల్ చేయండి
- నిబంధనలు పాటించాల్సిన అవసరం తప్పనిసరి
- పెంట్లవెల్లి మండల ఎస్సై రామన్ గౌడ్




సీకే న్యూస్ ప్రతినిధి పెంట్లవెల్లి: రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులు గా కురుస్తున్న అతి భారీ వర్షాల దృశ్య వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెంట్ల వెల్లి ఎస్సై రామన్ గౌడ్ ప్రజలను కోరారు శనివారం మండల పరిధిలోని నిరంతరంగా కురుస్తున్న వర్షం పట్ల మండల కేంద్రంలోనీ గ్రామస్తులకు అతి భారీ వర్షాల కారణంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు విపత్కర సమయంలో ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే స్థానిక పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ లకు సమాచారం ఇవ్వాలన్నారు రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలనీ, వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను గానీ చేతులతో తాక వద్దని వారు ప్రజలను కోరారు అదేవిధంగా వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి, అందులో నీరు నిల్వ ఉంటున్నాయని అలాంటి గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురై ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది కావున జాగ్రత్తగా ప్రయాణించాలని ప్రజలను కోరారు

# పథకాలు సాదించిన వారిని గౌరవించాలి...



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 31:పతకాలు సాదించిన వారిని గౌరవించాలని దివిజ ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశీ రెడ్డి శనివారం అన్నారు. భారత్ కు ఒలింపిక్ ఆటలో పతకాలు సాదించిన వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల పివి సింధు గెలిచిన సందర్భంగా ఎన్నో చోట్ల ప్రచారం చేశారు. ప్రస్తుతం కొంత మంది సాదించిన వారికి ఎలాంటి ప్రచారాలు కనపడటం లేదని పేర్కొన్నారు. పాఠశాల లో విద్యార్థులకు క్రీడలు క్రమంతప్పకుండా నిర్వహించాలు. చదువుతో పాటు క్రీడలలో రాణించేలా ఏర్పాటు చేయాలి. పతకాలు సాదించిన మహిళలను ప్రచారం చేస్తేనే విద్యార్థులకు, ప్రజలకు అవగాహన ఉంటుందన్నారు. పివి సింధు లాగ మిగితా వారిని చూడకపోవడంతో ప్రజలలో చర్చనీయాంశంగా మారింది.

# ఫలహారం బండి మహోత్సవానికి రావాలని పంచాయతీ రాజ్ సీతక్కకు ఆహ్వానం



సీ కే న్యూస్ చేగుంట సెప్టెంబర్ 01 రిపోటర్ (కొండి శ్రీనివాస్ ) చేగుంట మండల కేంద్రానికి చెందిన సంద్రుగు శ్రీకాంత్. కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులైన ధనసరి అనసూయ సీతక్క మంత్రివర్యులను సెక్రెటరీ ఏరియా వారి ఛాంబర్ లో కలిసిన చేగుంటలో సంద్రుగు బ్రదర్స్ వారిని మర్యాద పూర్వకంగ కలిసి ఫలహారం బండి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ స్టాలిన్ నర్సింలు మేడి గణేష్ కర్రె సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆదివాసి ఎరుకలి సంఘం ధర్మసాగర్ డిటిడిఓ కు వినతి పత్రం అందజేత



సీకే న్యూస్ ఆగస్టు 31 ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్
ధర్మసాగర్ మండలం డిటిడిఓ కి పందుల పెంపకదారుల సహకార సంఘాలకు ప్రభుత్వ భూమి గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వభూమిని కేటాయించగలరని మరల ఏకలవ్య భవనానికి టౌన్ లో 5 గుంటలు కేటాయించగలరని హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్ ఆధీనంలో వినతిపత్రం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు పులిచేరూ సారయ్య, సభ్యులు కూతాటి రాజు , కూతాటి సంతోష్ ,దేవర సాంబరాజు , కూతాటి రవి ,దేవర సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను దిగ్విజయంగా నిర్వహించాలి.....





- జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 31:గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు. శనివారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను ఆయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు, ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని, వినాయకుల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాపులు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన రూట్లలో రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని తెలిపారు. వినాయక చవితి నిమజ్జనానికి చెరువుల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్లను మెడికల్ ఆఫీసర్, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సాయంత్రం వేళ జరుగుతున్నందున నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటినుంచే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ ప్రతి చెరువు దగ్గర విద్యుత్ సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో మండపాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రులు మొదలుకొని నిమర్జనం పూర్తయ్యే వరకు అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాలలో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే వాటి మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకునేందుకు సహాయ సహకారాలు అందివ్వాలని తెలిపారు. గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై మండల స్థాయిలో, గ్రామాలలో సమన్వయ మీటింగులు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ.. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు, గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, విగ్రహాలకు తగ్గట్లుగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనానికి వినియోగించే వాహనాలకు కండిషన్లో ఉన్న వాహనాలను ఉపయోగించాలన్నారు. గణేష్ నిమజ్జనానికి తరలించే వాహన డ్రైవర్లు నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. శాంతి భద్రతలు పరిరక్షించే విధంగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో శాంతి సంఘం సభ్యులు, ఉత్సవ కమిటీల సభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తహసిల్దారులు పాల్గొన్నారు.



# గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల దృశ్య ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- వైరా ఎమ్మెల్యేమాలోత్ రాందాస్ నాయక్



సి కే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపినందున భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సూచించారు.

మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు అని తెలిపారు

గ్రామాలలో పాత ఇండ్లు,గుడిసెలు, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని, గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను,వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి,గోరువెచ్చనినీటిని తాగండి, నిల్వ ఉంచిన నీటిని ఉపయోగించకండి అని తెలిపారు

సీజన్ వ్యాధులు సోకకుండా చూసుకోండి...

ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్ళినప్పుడు విష సర్పాలు తో జాగ్రత్త వుండాలని, కాలనీలలో కరెంటు స్తంభాలను తాకవద్దు అని తెలిపారు...

# మిషన్ భగీరద కార్మికుల 5 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి.

- సిఐటియు డిమాండ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,మిషన్ భగీరథ మంచినీటి సరఫరా విభాగంలో పని చేస్తున్న భద్రాచలం కార్మికులకు రావాల్సిన 5 నెలల వేతన బకాయిలు, దుమ్ముగూడెం మండలం కార్మికులకు రావాల్సిన నాలుగు నెలల వేతన బకాయిల ను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు . నెలల తరబడి వేతనాలు రాకుండా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు పేర్కొన్నది . అధికారులకు కాంట్రాక్టర్ కు అనేకసార్లు కార్మికులు వారి గోడు వెళ్ళబోసుకున్నప్పటికీ స్పందన కరువైందని పేర్కొన్నారు. 18 నెలలుగా తమకు రావలసిన బిల్లులు ప్రభుత్వ నుంచి రాలేదని అందువల్లనే తాము జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని మన వైపు కాంట్రాక్టర్ చెబుతున్నారు . ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా మంచినీళ్లు సరఫరా చేస్తూ పైప్ లైన్ లో ఎక్కడ ఏ ఆటంకం ఏర్పడిన రిపేర్లు చేస్తూ ప్రజలకు త్రాగునీరు అందిస్తున్న మిషన్ భగీరథ కార్మికుల పట్ల ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని సిఐటియు పేర్కొన్నది. ఒకవైపు విష జ్వరాలతోటి కార్మికులు, కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వైద్యానికి, పిల్లల చదువుకు, కుటుంబ పోషణకు అప్పులు చేయలేని దుస్థితి ఏర్పడిందని నెలలు తరబడి వేతనాలు రాకపోతే పైసా కూడా అప్పు పుట్టనటువంటి పరిస్థితుల్లో కార్మికులు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నారు. పలువురు కార్మికుల కుటుంబాలు హాస్పటల్లో వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఉందని సిఐటియు పేర్కొన్నది. ప్రజా పాలనని గొప్పగా చెబుతున్న ప్రభుత్వం చిన్నచిన్న కార్మికులకు ఇచ్చే కొద్దిపాటి వేతనాలు కూడా నెలలు తరబడి చెల్లించకుండా పెండింగ్లో ఉంచటం ఏ విధంగా ప్రజాపాలన అవుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని సిఐటియు ప్రశ్నించింది. ప్రభుత్వం వేతనాలు చెల్లించని కారణంగానే మంచి నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేయాలని, విధులు బహిష్కరించాలని మిషన్ భగీరథ కార్మికులు నిర్ణయం తీసుకున్నారని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ,మిషన్ భగీరథ అధికారు లు బాధ్యత వహించాలని సిఐటియు డిమాండ్ చేసింది .ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు కోరింది. ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. మిషన్ భగీరథ కార్మికులు నిర్వహించే విధుల బహిష్కరణ సమ్మె పోరాటానికి సిఐటియు నాయకత్వం వహిస్తుందని నాయకులు తెలిపారు. సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ నాయకులు ఎం నాగరాజు, గడ్డం స్వామి ,బండారు శరత్ బాబు, అప్పారి రాము. తదితరులు పాల్గొన్నారు.




# పల్లెర్ల మారయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన వలిగొండ మండలం పరిధిలోని గ్రామపంచాయతీ సిబ్బంది.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 31
ఈ రోజు వలిగొండ గ్రామ పంచాయితి వాటర్ మెన్ పల్లేర్ల మారయ్యా గారు మరణించడం జరిగింది వారికి పార్థివదేహానికి నివ్వాళ్ళు అర్పించి వారి కుటుంబానికి 5000 టీవీ ఉన్ని హి రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో కారోబర్ బిల్ కలెక్టరల్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డెబోయిన వెంకటేశం వలిగొండ గ్రామ పంచాయితి సిబ్బంది రాములు లక్మయ్య సూరారం మధు లలిత భారతమ్మ రామూ రేణుకా భానుసూధ మల్లయ్య నరసింహ సుగుణమ్మ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని కాపాడుకుందాం విశ్రాంత అటవీ అధికారి పురుషోత్తం



సీకే న్యూస్ ఆగస్టు 31 ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్:జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ ఉనికిచెర్లలో'' ప్రతి ఒక్కరికి పర్యావరణం '' అనే అంశానా విద్యార్థులకు కార్యశాల నిర్వహించారు .పాఠశాల ఉపాధ్యాయుడు గోపాల్ సంధానకర్తగా వ్యవహరించాడు. ఈ కార్యాశాలలో కీలకోపన్యాసం చేసిన జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు విశ్రాంత అటవీ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన పర్యావరణ%శీ% అభివృద్ధి చెందుతున్న సమాజానికి పునాది , దానిని రక్షించడం మనందరి బాధ్యత .మన వ్యక్తిగత రోజువారి చర్యలు భూగ్రహం మీద ప్రభావం చూపుతాయి కాబట్టి సుస్థిరమైన పద్ధతులను, స్వీకరిస్తూ సహజ వనరులను, జీవవైవిద్యాన్ని కాపాడుకుంటూ ,వాతావరణ మార్పులను తగ్గించేందుకు పర్యావరణ అనుకూల అలవాట్లను ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరం స్వచ్ఛమైన గాలి నీరు పొందగలిగేలా జీవించదగిన ప్రపంచాన్ని అందించేందుకు మనమంతా కృషి చేయాలి అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల కు శాశ్వత పరిస్కార దిశగా అడుగులు వేస్తున్నాం.

- నియోజకవర్గంలో పక్కా రహదారులు, డ్రైనేజి వ్యవస్థను పటిష్టం చేస్తున్నాం.
- నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే సహించెను.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు.
- రూ. 1కోటి 83.20 లక్షల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,**పాల్వంచ: సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని పలు వార్డ్ లలో రూ 1 కోటి 83.20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణానికి కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించి నట్లు చెప్పారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు అధికారులతో పాటు ప్రజలు దృష్టిసారించాలినీ కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించు కుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటు లో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఎం ఆర్ ఓ వివేక్ మున్సిపల్ డి ఈ , పబ్లిక్ హెల్త్ డి ఈ, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల్ శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, గుండాల నాగరాజు, సీపీఐ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, ముత్యాల కిరణ్, మన్యం వెంకన్న, లాల్ పాషా, జకరయ్య, వైఎస్ గిరి, వలపు యాకయ్య, కొంగర అప్పారావు బానోత్ రంజిత్, ఎస్ ఎ రెహమాన్, కరీం, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, విజయ్, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, విజయ్, వీరకుమార్, మున్సిపల్, రెవెన్యూ, ఎలక్ట్రికల్, పబ్లిక్ హెల్త్, డి ఈ లు, ఏ ఈ లు, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

– ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన



**సీ కే న్యూస్ వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్**
ఖమ్మం భద్రాద్రి జిల్లాలలోరాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

## భువనగిరి లో మంత్రుల పర్యటన సందర్భంగా మాదిగ జాతీ ముద్దు బిడ్డ యం ఎల్ ఏ వేముల వీరేశంకు ఎదురైనా ఘటన విచారకరం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
తక్షణం యం ఎల్ ఏ వీరేశానికి పీడిత వర్గాల సమాజానికి క్షమాపణ చెప్పాలి
– ప్రోటోకాల్ విస్మరించి న అధికారుల పై,ఎం ఎల్ ఏ విరేశాన్ని అడ్డుకున్న పోలీస్ అధికారులపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
– ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు – యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ
యాదాద్రి భువనగిరి జిల్లా లో
భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష సమావేశం కోసం ముఖ్య అతిథులు గా విచేస్తున్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ల ను సమావేశానికి ఆహ్వానించడం కోసం మిగతా ప్రజా ప్రతినిధుల తో పాటు హెలిపాడ్ దగ్గరకు వెళ్తున్న నకిరేకల్ యం ఎల్ ఏ మాదిగ జాతీ ముద్దు బిడ్డ వేముల వీరేశాన్ని వెళ్లనివ్వకుండా ప్రోటోకాల్ విస్మరించి పోలీస్ అధికారులు అడ్డుకోవడం విచారకరం. ఈ సంఘటన యావత్ మాదిగ, దళిత, పీడిత వర్గాల సమాజాన్ని కలచి వేసింది. ఒక నియోజకవర్గానికి రాజ్యాంగ బద్దంగా ప్రజల ఓట్ల తో ఎన్నికైన శాసన సభ్యుడి నే ప్రోటోకాల్ పాటించకుండా అడ్డుకోవడం తో సాధారణ సగటు సమాజానికి అధికారులు ఎలాంటి సందేశం ఇస్తున్నారని, ఇది పీడిత వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అని
ఈ సంఘటన ను తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే యం ఎల్ ఏ వేముల వీరేశం కు పీడిత వర్గాల సమాజానికి క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పియాస్ రాష్ట్ర నాయకులు – యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. శాసన సభ్యులు ప్రోటోకాల్ పరిధి లో వస్తారని మరి యం ఎల్ ఏ వీరేశం పేరు ప్రోటోకాల్ జాభితాలో చేర్చలేదా? చేర్చకుంటే ప్రోటోకాల్ జాభితా రూపొందించిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేదా ప్రోటోకాల్ జాభితాలో యం ఎల్ ఏ వీరేశం పేరు చేర్చినా కూడా భద్రత కల్పిస్తున్న పోలీస్ అధికారులు ఉద్దేశ్య పూర్వకంగా అడ్డుకుంటే ఆ అడ్డుకున్న పోలీస్ అధికారులపై విచారణ జరిపి సంఘటన కు కారకులేవరో తేల్చి వారిపై ఉన్నత స్థాయి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి అని భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అన్నారు.లేకుంటే దీనిపై పీడిత వర్గాల సమాజాన్ని ఏకం చేసి ఉద్యమాలు చెపడుతామని అన్నారు.

## మెడికల్ గ్రౌండ్స్ ద్వారా చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,**మణుగూరు ఏరియా లోని సింగరేణి ఉద్యోగులు నివాసముంటున్న పివి కాలనీ ఎం సీ మరియు టి–2 టైప్ క్వార్టర్స్ ను మెడికల్ గ్రౌండ్స్ ద్వారా ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను క్వార్టర్ ఎలట్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎస్ఓ టు జిఎం కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించబడినది.
ఏరియా క్వార్టర్ ఎలట్మెంట్ కమిటీ అధికారి మరియు ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ సమక్షంలో జరిగిన ఈ కౌన్సిలింగ్ లో ఎం సి, టి2 టైప్ క్వార్టర్స్ పై భాగంలో నివాసముంటున్న ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులు అనారోగ్యం కారణాల వల్ల మెట్లు ఎక్కి దిగడానికి ఇబ్బంది పడుతున్న వారికీ పై క్వార్టర్ నుండి క్రింది క్వార్టర్ కొరకు 8 మంది ఉద్యోగులకు కౌన్సిలింగ్ ద్వారా క్రింది క్వార్టర్ లను కేటాయించడం జరిగింది. ఈ మెడికల్ క్వార్టర్ కౌనిలింగ్ పూర్తి పారదర్శకంగా జరిగిందని డిజిఎం (పర్సనల్) మరియు అధికార ప్రతినిధి ఎస్ రమేశ్ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, డా. సురేశ్ , ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలి.



- అల్లాడి పాల్ రాజ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31,**
వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో
2 వ రోజు స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలని రిలే నిరాహారదీక్షలు చేపట్టరు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి అల్లాడి పాల్ రాజ్ మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు భారత రాజ్యాంగ విరుద్ధం రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 ప్రకారం సుప్రీం కోర్టు కు తీర్పు ఇచ్చే అధికారం లేదు పార్లమెంట్ లో రాష్ట్రాల అభిప్రాయం మేరకు మెజారిటీ కై రాష్ట్రపతి ఆమోదం పొందాలి అలా కాకుండా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మోడీ కనుసన్నల లో సుప్రీం కోర్టు తీర్పు వెలువడింది కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు తెలుగు రాష్ట్రాలలో ఉన్న దళిత ఒక వర్గాన్ని పావుగా వాడుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు ఈ వర్గీకరణ కుట్ర అని నా దళిత సోదరులు గమనించాలి ఎట్టి పరిస్థితుల్లోనూ వర్గీకరణను జరగబోనివ్వమని ఐక్యంగా దళితులందరిని ఏకం చేసి రాజ్యదికారం వైపు అడుగులు వేయాలి రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్న దళితులను వర్గీకరణ అంశం తెరవైపు తీసుకు వచ్చి దళితుల మధ్య చిచ్చు పెట్టే తీర్పు అని రాబోవు రోజుల్లో మోడీ పాలనను అంతం చేయడం ఖాయమని సెప్టెంబర్ 4 వ తారీఖున రాష్ట్ర వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపు కై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దీక్షలు చేపట్టనున్నట్టు తెలిపారు..
ఈ యొక్క కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ,ముంపు మండలాల ఇంచార్జ్, దేగల వంశీ, శివ, పుట్టి రవి, దేగల సతీష్,నక్క వెంకటేశ్వర్లు, సరేళ్ళ వెంకటేష్, శ్రీను , సందీప్, పళ్లంటి వెంకట్ ,బట్టా రాఘవులు, రామకృష్ణ, కార్తీక్, సురేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు మేకలకు వచ్చే సీజనల్ వ్యాధుల పై వ్యాక్సి నేషన్, డి వార్మింగ్ పై శిక్షణ.

- ఐటీసీ బంగారు భవిష్యత్తు ప్రోగ్రాం ద్వారా బైఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,**ఐటీసీ బంగారు భవిష్యత్తు ప్రోగ్రాం ద్వారా బైఫ్ స్వచ్ఛంద సంస్థ వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 50 మంది మహిళలకు గొర్రెలు మేకలకు వచ్చే సీజనల్ వ్యాధుల పై వ్యాక్సి నేషన్, డి వార్మింగ్ పై డాక్టర్ సయ్యద్ మీరాజ్ మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం సారపాక రైతు వేదికలో శిక్షణ ఇచ్చారు.
డాక్టర్ సయ్యద్ మీరజ్ ట్రైనింగ్ కి వచ్చిన మహిళల కు మూడు రోజుల పశు సఖి కార్యక్రమం ద్వారా కార్యక్రమ యొక్క ఉపయోగాలను వివరించారు. ఈ శిక్షణ యొక్క ఉద్దేశం ప్రతి మహిళ తమ గొర్రెలు మేకల పోషణ మరియు వాటి సంరక్షణ చేయడం ద్వారా లాభాలను సంపాదించుకొని ఇంటికి స్వయం పోషకాలుగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఇట్టి కార్యక్రమం ముగింపు సమావేశంలో ఐ టి సి పేపర్ మిల్ సీనియర్ మేనేజర్ చంగల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామీణ మహిళలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. ఇట్టి సమావేశంలో మిషన్ సునరే ప్రోగ్రాము మేనేజర్ జయప్రకాష్ రామస్వామి హేమంత్ బైఫ్ సంస్థ తెలంగాణ అధికారి, మిషన్ సునారై సోనరే కల్ ముఖ్య అధికారులు సాగర్ గీత పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ఫోన్ను జూలూరుపాడు ఎస్సై అందజేశారు




**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లోగత కొద్ది రోజుల క్రితం ఆంధ్రప్రభ విలేకరైన మోదుగు ప్రభాకర్ కి జూలూరుపాడు సెంటర్ నందు సెల్ ఫోను దొరకగా అట్టి మొబైల్ ఫోన్ ను గౌరవ జూలూరుపాడు సిఐ కి అందజేసినారు. సిఐ అట్టి సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి వివరాలు తెలుసుకొనగా ఒరిస్సా నుండి సూరారం గ్రామానికి కూలి పనులకు వచ్చిన జానీ పరుశురాం తెలిసినది అట్టి వ్యక్తిని ఈరోజు పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఎస్ఐ చేతుల మీదుగా వారికి అప్పజెప్పనైనది. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు పోలీస్ సిబ్బంది సూరారం మాజీ సర్పంచ్ పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి వేములపల్లి ఎస్ఐ విజయ్ కుమార్



**సీకే న్యూస్ వేములపల్లి ఆగస్టు 31 :**గణేష్ ఉత్సవాలు నిర్వహించే వారు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని వేములపల్లి ఎస్సై విజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని మండపాలా దగ్గర నిర్దేశిత సమయం వరకే లౌడ్ సీకర్స్ పెట్టుకోలని ఎదుటి వారికీ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని భక్తులను కోరారు.మండలంలోని ఆయా గ్రామాల గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారు ఈ క్రింద చూపిన లింక్ ద్వారా %ష్ట్రజూం://జూశీశ్రీఱఎవజూశీట్ఖశ్రీ.ం జూశీశ్రీఱఎవ.ౌశీజ.ఱఅ/ఱఅసవఞ.ష్ట్ర ఎ% ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో దొడ్డిపట్ల కోటేష్ జన్మదిన వేడుకలు.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 31, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న భద్రాచలం కాంగ్రెస్ నాయకులు దొడ్డిపట్ల కోటేష్. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నందు రాష్ట్ర మంత్రి వర్యులకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని,భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచల ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు సమక్షంలో, మంత్రి చాంబర్లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ జన్మదిన వేడుకలు కేకును కట్ చేసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అటహాసంగా నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, భద్రాచల హెటల్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ వై. కృష్ణకు శుభాకాంక్షల వెల్లువ



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికె న్యూస్ ఆగస్టు 31 : యాదగిరిగుట్ట పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ %ూం%0 గా భాధ్యతలు చేపట్టిన సీఐ వై. కృష్ణను శనివారం యాదగిరిగుట్ట పట్టణ మున్నూరుకాపు సంఘం నాయకులు మిర్యాద పూర్వకంగా కలిసి శాలు వా తో సనన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గంగసాని నవీన్ కుమార్. సాయి అల్లం శ్రీధర్. రామారావు తదితరులు పాల్గొన్నారు

## కూరెళ్ల మాజీ ప్రధానోపాధ్యాయులు కడారి సతీష్ సార్ గారి తండ్రి దశదినకర్మకు కూరెళ్ల మాజీ తాజా సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య హాజరు కావడం



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : మంగమ్మ గూడెం %=/ా% అడ్డగూడూరు లో కూరెళ్ళ మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీ కడారి సతీష్ సార్ గారి తండ్రి దశదినకర్మ కు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో కూరెళ్ళ తాజా మాజీ సర్పంచ్ శ్రీ భాష బోయిన ఉప్పలయ్య బిఆర్ఎస్ పార్టీ కూరెళ్ళ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీ ఎరుకల స్వామి గౌడ్ జనరల్ సెక్రెటరీ శ్రీ గడ్డం అశోక్ యువజన విభాగం మండల కార్యదర్శి శ్రీ నిమ్మనగోటి గణేష్ బిఆర్ఎస్వి మండల కార్యదర్శి శ్రీ కూరేళ్ల మణికుమార్ ఉపాధ్యాయులు శ్రీ నాతి మల్లేష్ గౌడ్ వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా వెంకిర్యాల వాగు రాకపోకలు బందు

- అట్టు వెళ్లేవాళ్లు ప్రజలు వేరే మార్గం గుండా వెళ్లాలని వినతి
- వెంకిర్యాల గ్రామం వాగుపై ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలి





సి కే న్యూస్ : ఆగస్టు 31 :రంగారెడ్డి జిల్లా కొందరు మండలం లోని వెంకిర్యాల గ్రామ వాగు భారీగా ప్రవహిస్తుంది. కొందుర్గు నుండి నవాబుపేట వెళ్లే రహదారి వెంకిర్యాల గ్రామ శివారులో గల రహదారి ఉన్న వాగుపై నుండి శనివారం ఉదయం నీళ్లు ప్రవహిస్తున్నాయి.ఇటీవల కురుస్తున్న వర్షాలతో నీటి ప్రవాహం పెరగడంతో వాగు భారీగా ప్రవహిస్తుందని గ్రామస్తులు తెలిపారు. కాబట్టి ఇటుగా ప్రయాణించేవారు వేరే రహదారుల గుండా వెళ్లాలని అక్కడి గ్రామస్తులు కోరుతున్నారు.

## పాలమాకుల గురుకుల పాఠశాలలో మాజీ బీఆర్ఎస్ మంత్రులు




సి కే న్యూస్ :రంగారెడ్డి జిల్లా పాలమాకుల లోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న అకృత్యాల గురించి విద్యార్థినిల నుంచి తెలుసుకుంటున్న మంత్రులు.

## పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం : మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ

- ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు
- పదవీ విరమణ లో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ
- జటప్రోలు గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ




సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామ జట్పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లోజు శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఆయన పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జటప్రోలు గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో రకాలుగా సంపాదనకు అవకాశమున్న వృత్తులలో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నంత గౌరవం ఎక్కడిదని, ఉపాధ్యాయ వృత్తి చేపట్టి విద్యార్థుల ఎదుగు దలే తన సంపాదన గా భావించిన మహనీయుడు ఉపాధ్యాయుడని ఆయన వారిని కొనియాడారు గ్రామ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ప్రతిభను ఎప్పటికప్పుడు పరీక్షించుట, పాఠశాలలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారు వృత్తి కర్తవ్యం నిర్వచించారని ఆయన అన్నారు ప్రతి ఒక్క విద్యార్థి ఎదుగు దలే గురువు కి సంతోషం అంటూ ప్రతి ఉపాధ్యాయుడికి పదవీ విరమణ తప్పదు అంటూ ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకం అలాంటి వృత్తి వదులుకోలేమనీ ఆ బాధ తీరనిది అంటూ ఆయన మాట్లాడుతూ తెలిపారు పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పదవి విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కి గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు తదనంతరం శాలువా కప్పి పూల మాల తో ప్రధానోపాధ్యాయునీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వ్యవసాయ శాఖ అధికారుల వీడ్కోలు సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికే న్యూస్ ఆగస్టు 31 : యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలోని రైతు వేదికలో బదిలీ పై వైళ్తున్న వ్యవసాయ అధికారుల. వీడ్కోలు సమావేశాన్ని శనివారం నిర్వహించారు. యాదగిరిగుట్ట ఏడిఏ పద్మావతి ఆలేరు ఏడి ఏ గా. తుర్కపల్లి మండల ఏవో దుర్గేశ్వరి బొమ్మలరామారం మండలం ఏవొగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ పె వెళ్తున్న వారికి వీడ్కోలు సమావేగాన్ని ఏర్పాటు చేశారు.

## యాదాద్రి దర్శించుకున్న బీసీ కమిషనర్



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట సికే న్యూస్ ఆగస్టు 31:యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం తెలగాణ బీసీ కమిషనర్. ఛైర్మన్ వకుళాభరణం కృష్ణా మోహన్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని అష్టోత్తర పూజల్లో పాల్గొన్నారు. ముందుగా ఆలయా మిర్యాదలతో ఆలయ ఈవో భాస్కరరావు. అర్చకులు ప్రత్యేక స్వాగతం తెలిపారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనాలు. తీర్థ ప్రసాదాలు అందజేశీరు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువత నిర్వహించడం మంచి విషయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు.





సీకే న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం/శ్రావణమాసం సందర్భంగా పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, దీనికి నిర్వాహకులు పూల వర్షంతో నీలం మధుకు ఘన స్వాగతం పలికారు, అనంతరం ప్రత్యేక పూజలు చేసి ఫలహారం బండి ఊరేగింపును నీలం మధు ముదిరాజ్ ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు అని నీలం తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హరి ప్రసాద్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, మన్నె ప్రభు,నారాయణ రెడ్డి,గోపాల్,ప్రభు,సతీష్, భిక్షపతి,నాగరాజు,గణేష్, సతీష్,మహేష్, నరేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక చేయూత




సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు ఎం: మండల కేంద్రానికి చెందిన రాచమల్ల నారాయణ కుమారుడు శ్రీను గారు ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది... ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారి స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు ఈ రోజు వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహ చారీ,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గుండెగాని ఐలయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలరాం,తొండల అనిల్ తదితరులు పాల్గొన్నారు...

## దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సీతారాములు, సీత్యా నాయక్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన వెన్నపూసల సీతారాములు, డైరెక్టర్ సీత్యానాయక్ శనివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి వారిద్దరిని అభినందించారు. వెన్నపూసలకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొడాలి గోవింద రావు, గుడిమళ్ళ మధు, చెర్వు స్వర్ణ, మట్టా దుర్గా రెడ్డి, జొన్నలగడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 24 గంటలు భారీ వర్షాలు

- అత్యవసరమైతేనే ప్రజలు బయటికి వెళ్లాలి
- శిథిలావస్థలో ఉన్న గృహములో నివసించరాదు
- తాసిల్దార్ మంగ

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 31** రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించిందని మండల ప్రజలు అత్యవసరమైతేనే బయటికి రావాలని అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గృహములలో నివసించరాదని మఠంపల్లి తాసిల్దార్ మంగ తెలిపారు

కాబట్టి మండల ప్రజలు అప్రమత్తముగా ఉండి, బయటకి రాకుండా, చెరువుల వద్దకు కానీ, నదుల వద్దకు కానీ, స్నానాలకు కానీ, ఈతకు కానీ వెళ్లకుండా మరియు చేపల వేటకు వెళ్లకుండా, శిథిలావస్థలో ఉన్న గృహములలో ఉండకూడదని సురక్షితమైన ఇండ్లలో ఉండాలని విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు పట్ల రైతులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని వర్షాలకు వాగులు వంకలు చేరువులు నిండి పలు గ్రామాలకు చెరువుల నుండి వాగుల ద్వారా భారీగా నీరు వచ్చే ప్రమాదం ఉన్నదని వాగులు రోడ్ల మీద నుండి నీరు ప్రవహిస్తున్న ఏమీ కాదులే అని వాహనాలతో సాహసాలు చేయవద్దని సుదూర ప్రాంతాలు ప్రయాణం చేయాలనుకునేవారు వాయిదా వేసుకుంటే మంచిది అని ముఖ్యంగా ప్రజలందరూ ఈ రెండు రోజులు అప్రమత్తముగా ఉండగలరని కోరారు

ఏమైన సంఘటనలు సంభవించినచో ఈ దిగువ నెంబర్లకు సంప్రదించగలరు.

1. 939049585 నాయబ్ తహశీల్దార్, మఠంపల్లి మండలం
2. 99890 59025 (మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మఠంపల్లి)
3. 87126 86052 (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, మఠంపల్లి)
4. 81850 73575 (మండల గిర్దావర్, మఠంపల్లి)
5. 96187 50557 (మండల అదనపు గిర్దావర్, మఠంపల్లి)
6. 94408 13587 (మండల విద్యుత్ శాఖ అధికారి, మఠంపల్లి)
7. 9985021466 (తహశీల్దార్ వారి కార్యాలయం, మఠంపల్లి)



# గొలుగొండ ఎస్ఐ గా పి.రామారావు బాధ్యతలు స్వీకరణ

**గొలుగొండ, సీకే న్యూస్ ప్రతినిధి:** మండలంలో గొలుగొండ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా పి. రామారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల ముందు వచ్చిన ఎస్ఐ కృష్ణారావు బదిలీపై వెళ్లడంతో విశాఖపట్నం నుండి బదిలీపై గొలుగొండ కు ఎస్సై పి. రామారావు, రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రామారావు, మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా అన్ని రికార్డులను తమ వెంట ఉంచుకొని ప్రయాణాలు. సాగించాలని అదేవిధంగా మితిమీరిన వేగంతో యువత ప్రయాణాలు చేసి ప్రాణాలపైకి తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా ఎస్సై రామారావు సూచించారు.




# దోమలు నివారణకు గంబూషియా చేపలు నీటి నిల్వ ఉన్న చోట్ల విడుదల



**గొలుగొండ, సీకే న్యూస్ ప్రతినిధి** ఉధృతంగా ఉన్న దోమలు నివారణకు గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యాం కుమార్, చెరువులు నీటి గుంతలు నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో గంబుషియా చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ కుమార్, మాట్లాడుతూ ఈ గంబుషియా చేప పిల్లలు దోమల నుండి విడుదల అయ్యే లార్వా గుడ్లను తినడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా అరికట్టవచ్చునని డాక్టర్ శ్యాం కుమార్, తెలిపారు. దోమలు నియంత్రించినప్పుడు ప్రజలందరూ ఆరోగ్యాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు సూపర్వైజర్, ఎం ఎల్ హెచ్ ఓ, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు దాటొద్దు...!

- నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో పాలేరు నియోజక వర్గంలోని నాలుగు మండలకు చెందిన ఎంపిడిఓ లు, ఎమ్మార్వోలు, ఎంపీఓలు, స్పెషల్ ఆఫీసర్లు, విద్యుత్ శాఖ తో పాటు ఇతర శాఖల ముఖ్యాధికారులందరు నియోజక వర్గంలోనే ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అన్ని మండలాల్లో పరిస్థితిని ఆయా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తాజా పరిస్థితిని తనకు ఫోన్ లేదా మెసేజ్ ద్వారా అందించాలని ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు తనకు తెలియకుండా నియోజకవర్గ పరిధి దాటి వెళితే వారి పై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# "భారీ"ష్ తో బీ కేర్ ఫుల్

- ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు
- సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని ఫోన్లో సూచన



**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా మరో రెండు నుంచి మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరని అప్రమత్తం చేయాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోన్లో ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేయాలని సూచించారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తెలుసుకోవాలని సూచించారు. భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని అందువలన అత్యవసరం అయితేనే ప్రజలు ఇంటి నుండి వచ్చేలా సూచనలు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని వర్షాల వల్ల ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. ఎప్పటికప్పుడు సంభందిత అధికారులతో మాట్లాడాలన్నారు. సహాయక చర్యలు అవసరమైతే చేపట్టే విధంగా ముందస్తు జాగ్రత్తగా ఉండాలని రెండు జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచించారు.

# కృష్ణ దేవి పేట అధ్యాపకునికి ఇన్నోవేటివ్ విశిష్ట పురస్కారం

**గొలుగొండ, సీకే న్యూస్ ప్రతినిధి:** దేశవ్యాప్తంగా ఇండియన్ స్కూల్ ఇన్నోవేటివ్ సంస్థ అందించే విశిష్ట పురస్కారానికి కృష్ణ దేవి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల జువాలజీ అధ్యాపకులు అంకం రెడ్డి శ్రీనివాసరావు ఎంపిక అయ్యారు. విద్య రంగంలో దేశవ్యాప్తంగా విశిష్ట సేవలు అందిస్తున్న వారికి ఇన్నోవేటివ్ ఇండియన్ స్కూల్ 50 మంది ని ఎంపిక చేయడంతో అందులో జువాలజీ అధ్యాపకులు శ్రీనివాసరావు ఉన్నారు. ఈ పురస్కారాన్ని సెప్టెంబర్ 15న జైపూర్ లో ఇన్నోవేటివ్ ఇండియన్ స్కూల్ అవార్డ్స్ అందజేయడం జరుగుతుంది. దీంతో అధ్యాపకులు అంకుల్ రెడ్డి శ్రీనివాసరావును కళాశాల తోటి అధ్యాపకులు వివిధ రాజకీయ పార్టీల కూ చెందిన నాయకులు అభినందనలు తెలియజేశారు.



# సీఎం రేవంత్ రెండ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సీకే న్యూస్ ఆగస్టు 31:** టీటిడి తరహాలో యాదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పా టు చేస్తున్నందుకు తెలగాణ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. ఆలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యక ధన్యవదాలు తెలిపారు. శనివారం రోజు యాదగిరిగుట్టలో బీర్ల ఐలయ్య ఏ ర్పాటు చేసిన సమావేశంలో ఈ అభిప్రాయన్ని వ్యక్తం చేశారు.



# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను కలిసిన మాడుగుల జనసేన నాయకులు

**అనకాపల్లి సీకే న్యూస్ ప్రతినిధి:** మాడుగుల ఆర్టీసీ బస్ స్టేషన్ పునఃప్రారంభం కోసం గ్రామ సభలో ఆమోదించిన తీర్మానానికి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.సీఎం రమేష్ తరుపున వారి అబ్బాయి రిత్విక్ సంభందిత అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి ఎంత కర్చు అవుతుందో సర్వే చేయమని సంభందిత అధికారులను ఆదేశించారు, సంభందిత నిర్మాణ కర్చు బట్టి ఎంపీ నిధులతో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి తిరిగి మాడుగుల ఆర్టీసీ బస్ స్టేషన్ పునఃప్రారంబ వేడుకకు కూడా వస్తా అని కచ్చితమైన హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాడుగుల (డేరింగ్ బాయ్స్ ) జనసేన యువత పాల్గొన్నారు.





# దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హరినాధబాబు, భద్రకాళి

**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం :** ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన బైరు హరినాధబాబు, డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి శనివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి వారిద్దరిని అభినందించారు. హరినాధబాబుకి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు.